విద్యార్థి జీవితంలో ఉపాధ్యాయుడి పాత్ర కీలకం

సూర్యాపేటటౌన్ : ప్రతి విద్యార్థి జీవితంలో ఉపాధ్యాయుడి పాత్ర కీలకమైందని, సమాజ నిర్మాణంలో బాధ్యతాయుతంగా పనిచేసే ప్రతి ఉపాధ్యాయుడు ఆదర్శనీయుడేనని సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పెరుమాండ్ల యాదయ్య అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం కళాశాల అధ్యాపకులను ఆయన సన్మానించగా కళాశాల అధ్యాపకులంతా కలిసి ప్రిన్సిపాల్ యాదయ్యను సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు వివిఎస్ ప్రసాద్, వాసు, సైదులు, గురువయ్య, బషీరున్నిసా బేగం, నవీన్, ప్రవీణ్, దివ్య, శ్రీనివాస్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్యాపేటటౌన్ : ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులని మహర్షి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పల్లె నగేష్ అన్నారు. గురువారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను పట్టణంలోని మహర్షి డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ నారాయణ, ప్రవీణ్‌రెడ్డి, వైస్‌ప్రిన్సిపాల్ రమాదేవి, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్యాపేట రూరల్ : డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని మండల పరిధిలోని టేకుమట్ల జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం దైద పాపయ్య సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అదే పాఠశాలలో ఇంగ్లిష్ ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వర్తించి రిటైర్డ్ అయిన స్కూల్ అసిస్టెంట్ వర్దెల్లి పద్మలీల పాఠశాల అభివృద్ధికి రూ.10వేలు విరాళం అందజేశారు. కార్యక్రమంలో కోటిరెడ్డి, ఎండీ సాలేహబేగం, కిరణ్‌కుమార్, వసంత, మంజుల, రాధిక, అరుంధతి, నవీన్, జయమ్మ పాల్గొన్నారు.

తిరుమలగిరి : మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తిరుమలగిరి పాఠశాలలోని ఉత్తమ ఉపాధ్యాయులు దామళ్ల యల్లయ్య, సిద్దుల భానుప్రియ, మహమ్మద్ మున్వర్, కోడూరు భిక్షపతిని విద్యార్థులు శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం దామర శ్రీనివాస్, ఉపాధ్యాయులు సోమయ్య, జానయ్య, యాదయ్య, లక్ష్మణ్, ఉపేంద్ర, సత్తిరెడ్డి, బోసు బాబు, శ్రీనివాసచారి, విద్యార్థులు పాల్గొన్నారు.


సూర్యాపేట టౌన్ : సన్మానంలో పాల్గొన్న ప్రిన్సిపాల్, కళాశాల అధ్యాపకులు


చివ్వెంల : రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

దేశ భవిష్యత్ తరగతి గదిలోనే

అర్వపల్లి : దేశ భవిష్యత్ తరగతి గదిలోనే తీర్చిదిద్దబడుతుందని శ్రీ అరబిందో మదర్ యోగా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంటిగ్రల్ పర్సనాలిటీ ఎడ్యుకేషన్ డైరెక్టర్, వ్యవస్థాపకుడు డాక్టర్ తాటికొండ వెంకటరాజయ్య అన్నారు. గురువారం గురు పూజోత్సవం సందర్భంగా జాజిరెడ్డిగూడెం జెడ్పీహెచ్‌ఎస్‌లోని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ బాలునాయక్, బాలల హక్కుల పరిరక్షణ వేదిక అధ్యక్షుడు కోటయ్య, ఉపాధ్యాయులు మంజుల, వెంకట్‌రెడ్డి, పురుషోత్తం, మల్లిక, వెంకటేశ్వర్లు, జ్ఞానేశ్వరి, రమేష్, ఫజల్, సంపత్‌కుమార్, రజిని పాల్గొన్నారు.

తిమ్మాపురం జెడ్పీహెచ్‌ఎస్‌లో..

తిమ్మాపురం జెడ్పీహెచ్‌ఎస్‌లో గురుపూజోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం, మండల నోడల్ అధికారి కుంభం ప్రభాకర్ ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సయ్య, ఉపేందర్, సబియాసుల్తానా, వి.కృష్ణయ్య, రవీందర్, వెంకన్న, మురళీకృష్ణ, సీనయ్య, రవీందర్, శ్రీనివాస్, శేఖర్, మాధవి, మహబూబ్అలీ, వెంకట్‌రెడ్డి, లలితకుమారి తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల : మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని పాఠశాలల్లో గురువారం శ్రీ సర్వేపల్లి రాధకృష్ణన్ జయంతి సందర్భంగా గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాలలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. లింగాలకు చెందిన దొంగరి గోపి గ్రామంలో ఉపాధ్యాయులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శంభులింగం, యుగేంధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నూతనకల్ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నాగారం : డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ఈటూరు జెడ్పీహెచ్‌ఎస్‌లో గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో, అరబిందో మదర్ యోగా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో తాటికొండ వెంకటరాజయ్య, దామోదర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వంగూరి దామోదర్ ఉపాధ్యాయ బృందాన్ని సన్మానించారు. అలాగే ఫణిగిరి, నాగారం జెడ్పీహెచ్‌ఎస్, ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులు ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ బి.బాలునాయక్, మండల నోడల్ అధికారి వాసం ప్రభాకర్, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మద్దిరాల : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులను పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండలంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో గురువారం గురుపూజోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


పెన్‌పహాడ్ : చీదెళ్ల పాఠశాలలో రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు


నూతనకల్ : నాగార్జున ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎంను సన్మానిస్తున్న విద్యార్థులు


మద్దిరాల : ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న విద్యార్థులు


అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం జెడ్పీహెచ్‌ఎస్‌లో ఉపాధ్యాయులకు సన్మానం


సూర్యాపేటటౌన్ : సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మహర్షి కళాశాల అధ్యాపకులు


సూర్యాపేట రూరల్ : పాఠశాల అభివృద్ధికి విరాళం అందజేస్తున్న రిటైర్డ్ ఉపాధ్యాయురాలు వర్దెల్లి పద్మలీల


నాగారం : ఈటూరు జెడ్పీహెచ్‌ఎస్‌లో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు


తుంగతుర్తిలోని శ్రీవిద్యాభారతి పాఠశాలలో ఉపాధ్యాయులను సన్మానించిన విద్యార్థులు


నాగారం : ఫణిగిరి జెడ్పీహెచ్‌ఎస్‌లో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు


తిరుమలగిరి : జలాల్‌పురం పాఠశాలలో ఉపాధ్యాయులను సన్మానించిన విద్యార్థులు


పెన్‌పహాడ్ : లింగాలలో..


అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం జెడ్పీహెచ్‌ఎస్‌లో ఉపాధ్యాయులను సన్మానించి ప్రశంసాపత్రాలు అందజేస్తున్న వెంకటరాజయ్య

క్లుప్తంగా

పంచాయతీ కార్యదర్శికి గ్రామస్తుల సన్మానం


కార్యదర్శిని సన్మానిస్తున్న గ్రామస్తులు

చివ్వెంల : మండల పరిధిలోని జి.తిర్మలగిరి గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి నూకల కోటిరెడ్డి ఇటీవల బదిలీపై నూతనకల్ మండలానికి వెళ్లారు. ఈ సందర్భంగా గురువారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆయనను జి.తిర్మలగిరి గ్రామస్తులు పూలమాల, శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో గ్రామ మాజీసర్పంచ్ కంచర్ల నిర్మల గోవిందరెడ్డి, మాజీ వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాల పంపిణీ


పుస్తకాలు పంపిణీ చేస్తున్న నాయకులు

తిరుమలగిరి : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ చాగంటి అనసూయ మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ రాజమోహన్‌రావు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం

అర్వపల్లి : కాంగ్రెస్ శ్రేణులకు ఎప్పుడు అండగా ఉంటామని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. జాజిరెడ్డిగూడెం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపాక సత్యం తండ్రి, నాయకుడు ముత్తయ్య దశదినకర్మ గురువారం మండలంలోని చాకలిగూడెంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్తయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, రేఖ చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ బోయలపల్లి రేఖ, మాజీ జెడ్పీటీసీ కె.అవిలయ్య, మాజీ సర్పంచ్ పద్మ, వివిధ మండలాల నాయకులు ఉన్నారు.

ఎల్‌ఓసీ అందజేత


ఎల్‌ఓసీ అందజేస్తున్న ఎమ్మెల్యే సామేల్

తిరుమలగిరి : మండలంలోని బండ్లపల్లి మాజీ గ్రామసర్పంచ్ మెతుకు సోమలక్ష్మి అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతుండడంతో ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.1.25లక్షల ఎల్‌ఓసీని ఎమ్మెల్యే మందుల సామేల్ గురువారం హైదరాబాద్‌లో కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సంకెపల్లి కొండల్‌రెడ్డి, అంజయ్య ఉన్నారు.

విద్యుత్ నష్టాలను పరిశీలించిన అధికారులు


వరదలకు కూలిన స్తంభాన్ని పరిశీలిస్తున్న ట్రాన్స్‌కో డివిజన్ అధికారి శ్రీనివాసులు

నూతనకల్ : భారీ వర్షాల కారణంగా మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో విద్యుత్ శాఖకు ఏర్పడిన నష్టాలపై సూర్యాపేట డివిజన్ అధికారి శ్రీనివాసులు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలో వరద ఉధృతితో 13ట్రాన్స్‌ఫార్మర్లతో పాటు విద్యుత్ స్తంభాలు నీట మునిగాయని అన్నారు. విద్యుత్ స్తంభాలు నేలవాలి నీట మునగడంతో విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడంలో ఆలస్యం అవుతుందని, వినియోగదారులు అందుకు సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఏఈ ప్రణయ్‌కుమార్, సబ్ ఇంజనీర్ శిరాజ్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

కులగణన చేపట్టాలి

సూర్యాపేట : ఎస్సీ, ఎస్టీ, బీసీ కులగణనను ప్రభుత్వం వెంటనే చేపట్టాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తల్లమల్ల హసేన్ అన్నారు. గురువారం పట్టణంలో నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు దేశంలో కొన్ని కులాలు ఆందోళనకు గురయ్యాయని, ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని వర్గాలకు సమన్యాయం చేయడం కోసం ముందుకు రావాలన్నారు. సమావేశంలో మాల మహానాడు హుజూర్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షుడు, మాజీ ఎంపీటీసీ ఇట్టమళ్ల శ్రీనివాసరావు, మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు, గ్రంథాలయ మాజీ చైర్మన్ ఇట్టమళ్ల బెంజిమెన్, వీసం రాములు, ఇట్టమళ్ల రామకృష్ణ, విమెన్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ అధ్యాపకుడిగా శ్రీనివాస్‌రావు



మద్దిరాల : ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ప్రకటించే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ఎంపికలో మండల కేంద్రానికి చెందిన వడ్లాణం శ్రీనివాస్‌రావు ఎంపికయ్యారు. ఆయన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో సోషల్ సైన్సెస్ డిపార్ట్‌మెంట్ డీన్, హిస్టరీ ప్రొఫెసర్‌గా ప్రత్యేక స్థానం పొందారు. అందుకు 2024సంవత్సరానికి గాను ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. ఆయన ప్రస్తుతం ఓపెన్ యూనివర్సిటీలో సోషల్ సైన్సెస్ డిపార్ట్‌మెంట్ డీన్, హిస్టరీ ప్రొఫెసర్‌గా వ్యవహరిస్తున్నారు.

కాంగ్రెస్ రైతుల పక్షపాతి

మద్దిరాల : కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని, వర్షాల కారణంగా నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటుందని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు ఎవరు అధైర్య పడోద్దని, సీఎం రేవంత్‌రెడ్డి రైతులను ఆదుకోవడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అనెపర్తి జ్ఞాన్‌సుందర్, పచ్చిపాల వెంకన్న, పాక అమృతమల్లు, సురేష్‌గౌడ్, భిక్షపతి, మాన్‌సింగ్, యాకయ్య ఉన్నారు.

వెంకయ్య మృతి పార్టీకి తీరనిలోటు


వెంకయ్య అంతిమయాత్రలో పాల్గొని మాట్లాడుతున్న మల్లు నాగార్జున్‌రెడ్డి

పెన్‌పహాడ్ : కమ్యూనిస్టు యోధుడు మర్రిపెల్లి వెంకయ్య మృతి సీపీఎం పార్టీకి తీరనిలోటని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని చీదెళ్ల గ్రామానికి చెందిన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు మర్రిపెల్లి వెంకయ్య (80) అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతిమయాత్రలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనేక పోరాటాలకు త్యాగాలకు నిలయమైన చీదెళ్ల గ్రామంలో నిరుపేద కుటుంబంలో పుట్టిన వెంకయ్య తన జీవితాంతం నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేశారని అన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, మట్టిపల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోట గోపి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, మడ్డి అంజిబాబుగౌడ్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చినపంగి నర్సయ్య, కార్యదర్శి బొమ్మిరెడ్డి గోపిరెడ్డి, గుర్రం గోపాల్‌రెడ్డి, కొండమీది రాములు, జంపాల స్వరాజ్యం, వజ్జ శ్రీనివాస్, వెన్న వెంకట్‌రెడ్డి, చినపంగి లచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నూతనకల్ : మండలంలోని వెంకెపల్లి గ్రామానికి చెందిన దూదిగాం మధు ఇటీవల మృతి చెందాడు. దీంతో అతడి కుటుంబా నికి గ్రామానికి చెందిన చిన్ననాటి స్నేహితులు గురువారం రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు.

లేబర్ ఇన్సూరెన్స్‌తో ఆర్థిక భరోసా

- కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

సూర్యాపేట : కార్మికుల కుటుంబాలకు లేబర్ ఇన్సూరెన్స్ ఆర్థిక భరోసాగా ఉపయోగపడుతుందని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్‌పవార్ అన్నారు. గురువారం పట్టణంలోని కార్మిక కార్యాలయంలో కోదాడ మున్సిపాలిటీ, బాలాజీనగర్‌కు చెందిన గంట అంజయ్య అనే లారీడ్రైవర్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో అతడి లేబర్ ఇన్సూరెన్స్ కలిగిఉండడంతో అంజయ్య భార్య రాజ్యానికి ప్రభుత్వ నుంచి మంజూరైన రూ.2లక్షలు, కుమారుడికి రూ.లక్షా 10వేలు, కుమార్తెకు రూ.3లక్షలు మొత్తం కుటుంబానికి రూ.6.10లక్షల చెక్కులను కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం కలెక్టర్ తెలంగాణ భవన నిర్మాణ కార్మికుల చట్టంపై అధికారులను పలు వివరాలను అడిగారు. కార్యక్రమంలో అసిస్టెంట్ లేబర్ కమిషనర్ జగదీష్‌కుమార్, సందీప్, విజయలక్ష్మి, అర్షద్, శ్రీనివాస్ ఉన్నారు.


బాధిత కుటుంబాలకు చెక్కులు అందజేస్తున్న కలెక్టర్ తేజస్ నంద్‌లాల్‌పవార్

మట్టి వినాయకులను పూజించాలి

సూర్యాపేట : పట్టణ ప్రజలు వినాయక నవరాత్రి వేడుకల్లో భాగంగా మట్టి వినాయకులను పూజించి పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. గురువారం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఆమె మట్టి వినాయక విగ్రహాల పంపిణీని ప్రారంభించి మాట్లాడారు. కెమికల్స్ వాడిన వినాయకులను చెరువులో నిమజ్జనం చేస్తే చెరువు నీరు కలుషితం అవుతుందని, కావున ప్రతిఒక్కరూ మట్టి వినాయకులను పూజించాలన్నారు. ఈ సందర్భంగా సూర్యాపేట పట్టణ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, వైస్‌చైర్మన్ పుట్టా కిషోర్, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.


మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ

గోదావరి నీరు విడుదల చేయాలి

అర్వపల్లి : గోదావరి జలాలను వెంటనే విడుదల చేసి పంటలను కాపాడాలని బీజేపీ మండల నాయకుడు బైరబోయిన నాగయ్య నీటిపారుదల శాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలోఆయన మాట్లాడారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్, లోయర్ మానేరు డ్యాంలు నిండటంతో గేట్లు ఎత్తి నీటిని సముద్రానికి వదులుతున్నారని, గోదావరి జలాలను సముద్రం పాలు చేస్తున్నారే తప్ప తుంగతుర్తి ప్రాంతానికి ఇవ్వడం లేదన్నారు. ఇక్కడి రైతులు పూర్తిగా గోదావరి జలాలపై ఆధారపడి పంటలు సాగుచేశారని తెలిపారు. గోదావరి జలాలను వదిలి పంటలను కాపాడాలని కోరారు.

పంట మార్పిడి పద్ధతితో అధిక లాభాలు


రైతులకు అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

చివ్వెంల : రైతులు పంట మార్పిడి పద్ధతితో అధిక లాభాలు పొందవచ్చని కేవీకే గడ్డిపల్లి సీనియర్ శాస్త్రవేత్త డి.నరేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో సికింద్రాబాద్ లయోలా కళాశాల వ్యవసాయ విద్యార్థులు గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా గ్రామీణ వ్యవసాయ సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గ్రామరైతులతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారాలను చిత్రపటాల రూపంలో ప్రదర్శించి అవగాహన కల్పించారు. రైతులు ఎక్కువగా ఒకే రకమైన పంటసాగు చేయడంతో చీడపీడలు ఎక్కువగా పెరిగి దిగుబడులు తగ్గుతున్నాయని, అందుకు పంటమార్పిడి చేయాలని సూచించారు. అదే విధంగా ఎరువుల వినియోగంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఈఓ ప్రియాంక, రైతులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కాలనీలోని సమస్యలు పరిష్కరించాలని వినతి

తిరుమలగిరి : మున్సిపాలిటీ పరిధిలోని సుందరయ్యకాలనీలో సీసీరోడ్లు, డ్రెయినేజీలు, వీధిలైట్ల సమస్యను తక్షణమే పరిష్కరించాలని గురువారం ఆ కాలనీవాసులు మున్సిపల్ చైర్‌పర్సన్ చాగంటి అనసూయకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడారు. కాలనీలోని వీధుల్లో సీసీరోడ్లు లేక కురిసిన వర్షాలకు చిత్తడిగా మారుతుందని, అదే విధంగా డ్రెయినేజీలు లేకపోవడంతో మురుగునీరు వీధుల్లోనే ప్రవహిస్తుందని, వీధిలైట్లు వెలగకపోవడంతో రాత్రి సమయంలో ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఈ విషయాలపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షుడు కడెం లింగయ్య, శ్రీను, లక్ష్మి, యాదయ్య, నాగేశ్, యాదయ్య, ఉప్పలయ్య ఉన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు

ఘనంగా వన ముత్యాలమ్మ బోనాలు

సూర్యాపేట రూరల్ : పట్టణంలోని పాత ఎస్పీ కార్యాలయం సమీపంలోని వన ముత్యాలమ్మ అమ్మవారికి కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో గురువారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం కార్యాలయం నుంచి పట్టణానికి చెందిన గీత కార్మికులు బోనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఆలయానికి చేరుకొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. అనంతరం సంఘం అధ్యక్షుడు రాపర్తి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఎల్గూరి గోవింద్, ప్రధాన కార్యదర్శి గునగంటి కృష్ణ మాట్లాడారు. కార్యక్రమంలో కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం కోశాధికారి కక్కిరేణి సత్యనారాయణ, డైరెక్టర్లు బొమ్మగాని మారయ్య, పాడిశెట్టి వెంకన్న, ఐతగాని జనార్దన్, ఎల్గూరి లక్ష్మి, కప్పల శశిరేఖ, మాద నవీన్‌రేవతి, బత్తుల సైదులు తదితరులు పాల్గొన్నారు.


బోనాలతో ఊరేగింపుగా వస్తున్న మహిళలు

నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నూతనకల్ : అకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని, ప్రజలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఇన్‌చార్జ్ తహసీల్దార్ శ్రావణ్‌కుమార్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య మాట్లాడుతూ.. మండలంలో పంటలు నీటిలో మునగడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, నీరు ఇళ్లలోకి చేరడంతో నిత్యావసర వస్తువులు తడిసి ముద్దయ్యాయని అన్నారు. మాచనపల్లి గ్రామంలో పాలేరు వాగు ఉధృతికి పశువులు, మిర్యాల గ్రామంలో మేకలు వరద నీటిలో మృతి చెందాయని వారికి ప్రభుత్వం ఆర్థికసాయం అందించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పెద్దింటి రంగారెడ్డి, ఎల్లయ్య, రాములు, అంజయ్య, దినేష్ పాల్గొన్నారు.